# ఇండియన్ పాలిటీ

## స్థానిక స్వపరిపాలన

**1.** ఎల్.ఎం సింఘ్వి ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రతిరూపంగా పేర్కొన్న సంస్థ ఏది?

ఎ) జిల్లా పరిషత్ బి) మండల పరిషత్

సి) గ్రామ పంచాయతీ డి) గ్రామసభ

**2.** 'పంచాయతీరాజ్ వ్యవస్థ భారతదేశ రాజకీయాలకు గుండెలాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?

ఎ) వి.ఎం. సిరిసికర్ బి) గాంధీజీ సి) అరవిందఘోష్ డి) నెహ్రూ

**3.** సాధారణంగా పంచాయతీరాజ్, పురపాలక సంస్థలు ప్రదేశం ఆధారంగా ఏర్పడిన ప్రాదేశిక సంస్థలు. అయితే కిందివాటిలో విధుల ఆధారంగా పనిచేసే స్థానిక సంస్థలు ఏవి?

1) నగర రవాణా బోర్డు 2) విద్యుత్ సరఫరా బోర్డు

3) కాలుష్య నియంత్రణ బోర్డు 4) గృహ నిర్మాణ బోర్డు

ఎ) 2, 3 సరైనవి బి) 3, 4 సరైనవి

సి) 1, 2, 3 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవి

**4.** రాజ్యాంగంలోని 243వ నిబంధన ప్రకారం మాధ్యమిక స్థాయిగా పరిగణించే సంస్థను నోటిఫై చేసేది?

ఎ) ముఖ్యమంత్రి బి) గవర్నర్

సి) పంచాయతీరాజ్ కార్యదర్శి డి) పంచాయతీరాజ్ శాఖామంత్రి

**5.** రాజ్యాంగ నిబంధన 243 ప్రకారం 'గ్రామం' అంటే ఏమిటి?

ఎ) ఒక గ్రామం బి) గ్రామాల సమూహం

సి) గవర్నర్ గ్రామంగా నోటిఫై చేసిన ప్రాంతం డి) 300 మంది జనాభా ఉన్న ప్రాంతం

**6.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థలోని మాధ్యమిక స్థాయి సంస్థలను ఏర్పాటు చేయడానికి మినహాయింపు ఉన్న రాష్ట్రాలు ఏవి?

ఎ) 20 లక్షల జనాభా మించిన రాష్ట్రాలు బి) 20 లక్షల జనాభా మించని రాష్ట్రాలు

సి) ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలు డి) చిన్న రాష్ట్రాలు

**7.** రాజ్యాంగంలోని 243వ నిబంధన కింది ఏ అంశాన్ని లేదా అంశాలను నిర్వచించలేదు?

ఎ) గ్రామం, జనాభా బి) పంచాయతీ, పంచాయతీ ప్రదేశం

సి) గ్రామసభ డి) కమిటీ

**8.** రాజ్యాంగంలోని 243(D) ప్రకారం కింది ఏ వర్గాలకు రిజర్వేషన్లు లేవు?

ఎ) మహిళలు బి) షెడ్యూల్డ్ కులాలు

సి) మైనారిటీలు డి) షెడ్యూల్డ్ తెగలు

**9.** నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రాష్ట్ర పంచాయతీరాజ్ సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను-

ఎ) 73వ రాజ్యాంగ సవరణ చట్టంలో నిర్ణయించారు బి) కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది

సి) రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది డి) రిజర్వేషన్లు ఉండవు



R-7-4-17

**10.** రాజ్యాంగంలోని 243(D) నిబంధన ప్రకారం కల్పించే రిజర్వేషన్లు ఏ నిబంధనకు లోబడి అమల్లో ఉంటాయి?

ఎ) 324వ　　బి) 334వ　　సి) 344వ　　డి) 46వ

**11.** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించే అధికారం ఎవరికి ఉంది?

ఎ) భారత పార్లమెంటు　　బి) రాష్ట్ర విధానసభ　　సి) గవర్నర్　　డి) రాష్ట్రపతి

**12.** రాజ్యాంగంలోని 243 (P) ప్రకారం కింది ఏ పదం లేదా పదాలకు నిర్వచనం లేదు?

ఎ) కమిటీ　　బి) జిల్లా, జనాభా　　సి) పంచాయతీ　　డి) మేయర్

**13.** రాజ్యాంగంలోని XIవ షెడ్యూల్‌లో పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలపై అధికారాలు, బాధ్యతలను అప్పగించారు. కిందివాటిలో ఆ 29 అంశాల్లో లేనిది ఏది?

ఎ) ప్రజా పంపిణీ వ్యవస్థ　　బి) వయోజన, అనియత విద్య

సి) సంప్రదాయేతర ఇంధన వనరులు　　డి) అగ్నిమాపక సేవలు

**14.** కిందివాటిని జతపరచండి.

i) నగర పంచాయతీ　　a) పారిశ్రామిక ప్రాంతాలు

ii) మున్సిపల్ కార్పొరేషన్　　b) ప్రధాన ఓడరేవు ప్రాంతాలు

iii) ఇండస్ట్రియల్ టౌన్‌షిప్　　c) నగరాలు

iv) పోర్ట్ ట్రస్ట్　　d) గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతంగా రూపాంతరం చెందే ప్రాంతం

ఎ) i-d, ii-c, iii-b, iv-a　　బి) i-d, ii-b, iii-c, iv-a

సి) i-d, ii-c, iii-a, iv-b　　డి) i-d, ii-a, iii-c, iv-b

**15.** కిందివాటిలో రాజ్యాంగంలోని XIIవ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 అంశాల్లో లేనిది ఏది?

ఎ) అగ్నిమాపక సేవలు　　బి) రోడ్లు

సి) ప్రజాపంపిణీ వ్యవస్థ　　డి) పశువులు, జంతువుల సంరక్షణ

**16.** 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు మున్సిపల్ సంస్థల్లో రిజర్వేషన్ల శాతం ఎంత?

ఎ) దేశంలో ఆయావర్గాల జనాభా నిష్పత్తి ఆధారంగా పార్లమెంటు నిర్ణయిస్తుంది.

బి) రాష్ట్రంలో ఆయావర్గాల జనాభా నిష్పత్తి ఆధారంగా రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తుంది.

సి) జిల్లాలో ఆయావర్గాల జనాభా నిష్పత్తి ఆధారంగా జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారు

డి) 16%, 8%

**17.** రాజ్యాంగంలోని 243(Z)B ప్రకారం కింది ఏ రాష్ట్రం / రాష్ట్రాలు లేదా ప్రాంతం/ ప్రాంతాల్లోని స్థానిక సంస్థలకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు?

ఎ) మేఘాలయ, మిజోరాం, త్రిపుర, పశ్చిమ్ బంగా　　బి) కేంద్రపాలిత ప్రాంతాలు

సి) జమ్మూ, కశ్మీర్　　డి) ఏదీకాదు

**18.** జిల్లా ప్రణాళికా సంఘం రూపొందించిన 'ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక' ను ఎవరికి సమర్పిస్తారు?

ఎ) నీతి ఆయోగ్　　బి) రాష్ట్ర ఆర్థిక సంఘం　　సి) కేంద్ర ప్రభుత్వం　　డి) రాష్ట్ర ప్రభుత్వం

**19.** రాజ్యాంగంలోని 243(Z)E ప్రకారం జిల్లా ప్రణాళికా కమిటీ రూపొందించే ప్రణాళికలు కింది ఏ ప్రాంతానికి వర్తించవు?

ఎ) మెట్రో పాలిటన్ ప్రాంతం　　బి) పురపాలక ప్రాంతం/ పట్టణాలు

సి) గ్రామాలు　　డి) నగరాలు

**20.** స్థూల జాతీయోత్పత్తి నుంచి ఎక్కువ శాతాన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించాలని సూచించిన ప్రఖ్యాత మున్సిపల్ వ్యవహారాల నిపుణుడు ఎవరు?

ఎ) అశోక్ మెహతా  బి) సి.ఎం. కాలియా  సి) అభిజిత్ దత్తా  డి) ఎల్.ఎం. సింఘ్వి

**21.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం నూతన పంచాయతీరాజ్ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

ఎ) 1993, ఏప్రిల్ 24  బి) 1993, ఏప్రిల్ 14

సి) 1994, ఏప్రిల్ 24  డి) 1994, మార్చి 14

**22.** 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం కిందివాటిలో తప్పును గుర్తించండి.

ఎ) IX A భాగాన్ని రాజ్యాంగానికి చేర్చారు

బి) XIIవ షెడ్యూల్‌ను రాజ్యాంగానికి చేర్చారు

సి) 3 రకాల మున్సిపల్ సంస్థలను ఏర్పరిచారు

డి) మహిళలకు 30 శాతం రిజర్వేషన్లను కల్పించారు

**23.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీకి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) పంచాయతీరాజ్ అనే పదాన్ని ఉపయోగించలేదు

బి) 3 అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని ప్రతిపాదించింది

సి) మండల పరిషత్ వ్యవస్థను మధ్యస్థాయి స్థానిక సంస్థగా ప్రతిపాదించింది

డి) ఎ, బి సరైనవి

**24.** అశోక్ మెహతా కమిటీ సిఫారసుల ప్రకారం మండల పరిషత్ కాలపరిమితి ఎంత?

ఎ) 4 సంవత్సరాలు  బి) 5 సంవత్సరాలు

సి) 3 సంవత్సరాలు  డి) 6 సంవత్సరాలు

**25.** రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుల అర్హతలు, సంఖ్య, ఎంపిక పద్ధతులను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?

ఎ) పార్లమెంటు  బి) రాష్ట్ర శాసనసభ  సి) గవర్నర్  డి) రాష్ట్రపతి

**26.** భారతదేశంలో గ్రామ పాలనావ్యవస్థ ఏ కాలంలో బాగా దెబ్బతింది?

ఎ) ప్రాచీన యుగం  బి) సుల్తానుల పాలనాకాలం

సి) బ్రిటిష్ పాలనాకాలం  డి) మొగలుల పాలనాకాలం

**27.** మొదటిసారిగా పంచాయతీరాజ్ సంస్థల్లో (ఇద్దరు) మహిళలను కో – ఆప్టెడ్ సభ్యులుగా నియమించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

ఎ) అశోక్ మెహతా కమిటీ

బి) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

సి) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ

డి) వెంగళరావు కమిటీ

**28.** మొదటిసారిగా స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను సూచించిన కమిటీ ఏది?

ఎ) అశోక్ మెహతా కమిటీ  బి) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ

సి) జి.వి.కె. రావు కమిటీ  డి) దంత్‌వాలా కమిటీ

**29.** కిందివాటిలో బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ చేసిన సిఫారసులు ఏవి?

1) గ్రామ పంచాయతీ ప్రత్యక్ష ఎన్నికలు

2) పంచాయతీ సమితి, జిల్లాపరిషత్‌కు పరోక్ష ఎన్నికలు

3) జిల్లాపరిషత్ సలహా, సమన్వయం, పర్యవేక్షణ సంస్థగా వ్యవహరిస్తుంది

4) జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు

ఎ) 1, 2 సరైనవి బి) 1, 3 సరైనవి

సి) 2, 3, 4 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవి

**30.** కిందివాటిలో ఎల్.ఎం. సింఘ్వి కమిటీ సిఫారసు కానిది ఏది?

ఎ) కొన్ని గ్రామాలకు ఒక న్యాయ పంచాయతీని ఏర్పాటు చేయాలి

బి) పంచాయతీరాజ్ ఎన్నికల వివాదాల పరిష్కారానికి ట్రైబ్యునళ్ల ఏర్పాటు

సి) జిల్లా అభివృద్ధి కమిషనర్ పదవి ఏర్పాటు

డి) పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా, రక్షణ కల్పించాలి

**31.** జిల్లా ప్రణాళికా సంఘంలోని సభ్యుల్లో 4/5వ వంతు సభ్యులను జిల్లాలోని పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలు తమలో నుంచి ఎన్నుకుంటాయి. అయితే పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థల నుంచి ఏ నిష్పత్తిలో ఎన్నుకుంటారు?

ఎ) 1 : 1 బి) 2 : 1

సి) 4 : 1 డి) జిల్లాలోని గ్రామీణ, పట్టణ జనాభా నిష్పత్తి ఆధారంగా

**32.** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, నిర్వహించే స్థానిక సంస్థ ఏది?

ఎ) కంటోన్మెంట్ బోర్డు బి) టౌన్‌షిప్ సి) పోర్ట్ ట్రస్ట్ డి) ఎ, సి సరైనవి

**33.** కంటోన్మెంట్ బోర్డుకు కార్యనిర్వహణ అధికారిని ఎవరు నియమిస్తారు?

ఎ) రక్షణ శాఖామంత్రి బి) గవర్నర్ సి) రాష్ట్రపతి డి) కంటోన్మెంట్ బోర్డు

**34.** స్థానిక సంస్థల (పంచాయతీరాజ్ సంస్థలు) ఏర్పాటులో మినహాయింపు ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతాలు ఎన్ని రాష్ట్రాల్లో ఉన్నాయి?

ఎ) 10 బి) 11 సి) 8 డి) 9

**35.** 'భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తుంది' అని వ్యాఖ్యానించింది ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

సి) గాంధీజీ డి) బల్వంత్‌రాయ్ మెహతా

**36.** కిందివాటిలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అధికారం కానిది ఏది?

ఎ) గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం

బి) గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం

సి) గ్రామసభకు అధ్యక్షత వహించడం

డి) గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ

**37.** గ్రామ పరిపాలనకు అవసరమైన ప్రణాళికలను చర్చించి, రూపొందించేది ఎవరు?

ఎ) గ్రామ పంచాయతీ బి) గ్రామసభ

సి) గ్రామ సర్పంచ్ డి) గ్రామ పంచాయతీ కార్యదర్శి

**38.** స్థానిక సంస్థల్లో 'రీకాల్' లేదా 'పునరాయనం' పద్ధతిని ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది?

ఎ) రాజస్థాన్ బి) మధ్యప్రదేశ్ సి) పంజాబ్ డి) గుజరాత్

**39.** రాజ్యాంగంలోని IXB భాగాన్ని, 43 (B) నిబంధనలను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?

ఎ) 97వ రాజ్యాంగ సవరణ చట్టం

బి) 91వ రాజ్యాంగ సవరణ చట్టం

సి) 99వ రాజ్యాంగ సవరణ చట్టం

డి) 100వ రాజ్యాంగ సవరణ చట్టం

**40.** రాజ్యాంగంలోని 243 ZJ నిబంధన ప్రకారం సహకార సంఘ బోర్డు డైరెక్టర్ల గరిష్ఠ సంఖ్య ఎంత?

ఎ) 19 మంది బి) 20 మంది సి) 21 మంది డి) 18 మంది

## జవాబులు

**1-డి; 2-ఎ; 3-డి; 4-బి; 5-సి 6-బి; 7-డి; 8-సి; 9-సి; 10-బి; 11-బి; 12-డి; 13-డి; 14-సి; 15-సి; 16-బి; 17-బి; 18-ఎ; 19-ఎ; 20-సి; 21-ఎ; 22-డి; 23-డి; 24-ఎ; 25-బి; 26-సి; 27-బి; 28-ఎ; 29-డి; 30-సి; 31-డి; 32-డి; 33-సి; 34-డి; 35-సి; 36-బి; 37-బి; 38-బి; 39-ఎ; 40-సి.**

**రచయిత: డాక్టర్ ఎం.భాస్కర రాజు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net